# 247

"అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తు యేసునందు
క్రీస్తు రక్తమువలన సమీపస్థులై యున్నారు" ఎఫెసీ 2:13

పల్లవి:అమూల్య రక్తము ద్వారా రక్షణ పొందిన జనులారా
సర్వశక్తుని ప్రజలారా పరిశుద్ధులారా పాడెదము
ఘనత మహిమ స్తుతులను పరిశుద్ధులారా పాడెదము

1. మన యౌవ్వన జీవితముల్ - శరీరాశకు లోబరచి
చెడుమాటలను పలుకుచు - శాంతిలేక యుంటిమిగా ॥అమూల్య॥

2. చెడు మార్గమున పోతిమి - దాని యంతము మరణము
నరక శిక్షకు లోబడుచు -పాపపు ధనము పొందితిమి ॥అమూల్య॥

3. నిత్య సత్య దేవుని - నామమున మొరలిడక
స్వంత నీతితోడనే - దేవుని రాజ్యము కోరితిమి ॥అమూల్య॥

4. కనికరముగల దేవుడు - మానవ రూపము దాల్చెను
ప్రాణము సిలువను బలిజేసి - మనల విమోచించెను ॥అమూల్య॥

5. తన రక్తధారలలో - మన పాపములను కడిగి
మన కన్నులను తెరచి - మనల నింపెను జ్ఞానముతో ॥అమూల్య॥

6. పాపులమైన మనమీద - తన యాశ్చర్య ఘనప్రేమ
కుమ్మరించెను మన ప్రభువు - కృతజ్ఞత చెల్లింతుము ॥అమూల్య॥

7. మన రక్షకుని స్తుతించెదము - మనలను జేసెను ధన్యులుగా
మన దేవుని కర్పించెదము - జీవాత్మ శరీరములన్ ॥అమూల్య॥